విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

శుక్రవారం 09 ఆగస్టు 2024 8 పేజీలు

వంద రోజుల్లో రాజీవ్ గృహకల్పలో

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

- రూ. 2.38 కోట్ల నిధులు విడుదల చేస్తాం
- పన్నుల రూపంలో వచ్చిన రూ. 1900 కోట్లు గాలికి
- ఒంగోలు అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం
- మంత్రి నారాయణ హామీ

విశాలాంధ్ర - ఒంగోలు: ఒంగోలు నగరంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో వంద రోజుల్లోనే మౌలిక సదుపాయాలు కల్పిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ హామీ ఇచ్చారు. గురువారం ఒంగోలులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు తో కలిసి పలు ప్రాంతాలను సందర్శించారు. తమకు సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు మంత్రికి వివరించారు. దీంతో అధికారులు, ప్రతినిధులతో కలిసి మంత్రి కాలనీలను కలియ తిరిగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. వంద రోజుల్లోనే ఈ కాలనీలో మురుగు కాలువలు, సిమెంటు రోడ్లు నిర్మిస్తామని ప్రక టించారు. వాటి కోసం రూ. 2.38 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు ఈపాటికి అంచనాలు రూపొందించినందన ఆ మేధకు నిధులు విడుదల చేస్తామని, త్వరలో టెండర్లు పిలుస్తామని మంత్రి చెప్పారు. కథ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించ లేదని వ్యాఖ్యానించారు. ఫలితంగా ప్రజలు ఇంటి పన్ను, నీటి పన్ను రూపంలో చెల్లించిన డబ్బులు రూ. 1900 కోట్లు కేవలం మున్సిపల్ శాఖ కి రావాల్సి ఉన్నప్పటికీ లెక్క పత్రం లేకుండా వాడేసారని అన్నారు. అదేవిధంగా గత మార్చి నుంచి సెప్టెంబర్ వరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 454 కోట్లను ఖర్చు చేస్తే సెప్టెంబర్ నుంచి మార్చి వరకు మరో రూ. 454 కోట్లు వచ్చేవని, కానీ గత ప్రభుత్వం ఆ విధంగా ఖర్చు చేయకపోవడం వలన రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి వరకు సుమారు వెయ్యి కోట్ల రూపాయలు నష్టపోయిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ముందు గా ఈ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించి తర్వాత జర్నలిస్టు కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో కూడా మౌలిక వసతులు మిగతా 2 లో ...

కృష్ణా నదికి వరద తాకిడి

విశాలాంధ్ర-కొల్లూరు : కృష్ణా నదికి వరద నీరు విడుదల చేయడంతో నదిలో వరద తాకిడి కారణంగా ప్రభుత్వ యంత్రాంగం తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి సముద్రం లోకి 3 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీటిని విడుదల చేస్తుండటంతో కొల్లూరు మండల పరిధిలోని లంక గ్రామాల వెంబడి ప్రవహించే కృష్ణా నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. వరద నీటి విడుదల అధికమైన పక్షంలో నదిలోంచి నీరు పల్లపు ప్రాంతాలలోకి చొచ్చుకొని వచ్చే ప్రమాదం పొంచి ఉండటంతో మండలంలోని తీర ప్రాంత గ్రామాలలో వాణిజ్య పంటలు సాగుచేసిన రైతులు ఆందోళనకు గురవుతున్నారు. నదిలో వరద తీవ్రతను రేపల్లె ఆర్డీఓ హేలా షారోన్ గురువారం పరిశీలించారు. మండలపరిధిలోని జువ్వలపాలెం, పెసర్లంక, గాజుల్లంక, పోతార్లంక గ్రామాలో పర్యటించిన ఆమె అధికారులను అప్రమత్తం చేశారు. గ్రామాలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నదీ పరిసరాలలోకి ప్రజలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూ చించారు. నదిలో వరద తీవ్రత అధికమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్దంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి. వెంకటేశ్వర్లు, డీటీ నిరంజన్, ఆర్ఐ శివత్రివేణి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు కార్డులతో పాటు

రుణాలు అందించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - పర్చూరు : కౌలు రైతులకు కార్డులు మంజూరు చేసి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలని బాపట్ల జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ ప్రభుత్వాన్ని కోరారు.స్థానిక కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ రైతులకు సాగర నీటిని చివరి ఆయకట్టు భూములకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.రైతులకు ఎరువులు,విత్తనాలు సకాలంలో అందించాలని,రైతు భరోసా పథకం ద్వారా నగదు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు కొరత లేకుండా నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎరువులు పురుగు మందులు సమయానికి అందించాలని కర్షకులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామినీ షరతులు లేకుండా నేరవేర్చాలని కోరారు. ఆయన వెంట పర్చూరు సీపీఐ నాయకులు కట్టెంపూడి సుగుణ రాజు ఉన్నారు.

హామీలు నెరవేరుస్తాం
ఎమ్మెల్యే ఏలూరి

8లో

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

4లో

నేరాలకు పాల్పడితే జిల్లా బహిష్కరణ

- నేరాలకు పాల్పడిన వారిపై నిఘా ఉంచాం
- పీడీ చట్టం ప్రయోగించేందుకు వెనకాడం
- నేరస్తుల జాబితా సిద్ధం చేయాలి
- విధుల్లో అలసత్వం వహిస్తే వేటు తప్పదు
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : తరచూ నేరాలకు పాల్పడే వారిపై పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకాడబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లా పోలీస్ అధికారులతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంచాలని వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎక్కడికి వెళుతున్నారు, ఏటువంటి వ్యక్తులను కలుస్తున్నారు,ఏవైనా నేరా లకు పాల్పడడానికి అవకాశం ఉన్నదా అను విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. నిఘా ఉంచటం వలన ఏదైన నేరానికి పాల్పడే అవకాశం ఉంటే ముందుగానే నిలువరించవచ్చు నన్నారు.ఇటీవల చోటుచేసుకున్న తీవ్రమైన ఘటనలు కొన్నిటిని క్షుణ్ణంగా గమనిస్తే వాటిలోని నిందితులు గతంలో కూడా పలు కేసులలో నిందితులుగా ఉన్నారన్నారు.నేరం చేసి రిమాండ ్కు వెళ్లిన ముద్దాయిలు జైలు నుండి బెయిల్‌పై వచ్చిన తర్వాత వారి ప్రవర్తన,కదలికపై నిఘా ఉండాలన్నారు. నేరప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో మెలుగుతూ ఇతరులతో కలిసి మెలిసి జీవించే విధంగా పోలీస్ అధికారులు నేరస్థులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖ ఆదేశాలను పెడచెవిన పెట్టి తరచు నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహి ష్కరణ చేయడానికి కూడా వెనుకాడబోమ న్నారు.తరచూ నేరాలకు పాల్పడుతున్న వారి జాబితాను సిద్ధం చెయ్యాలని అధికారులకు సూ చించారు.గస్తీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.రాత్రి వేళలో ఎవరైనా అనుమానితులు తారసపడితే వారిని విచారించాలని,వారు చెప్పే సమాధానం నమ్మ సక్యంగా లేనప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గించుకొని అతడి పై గతంలో ఏవైనా కేసులు నమోదైంటే వాటి వివరాలను తెలుసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలు,నిర్మానుష్య ప్రదేశాలను తరచు సందర్శిస్తూ ఉండాలన్నారు.జిల్లాలో ఏ పోలీ స్ స్టేషన్ పరిధిలోనైన పాతనేరస్థులు నేరాలకు పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

వంద రోజుల్లో రాజీవ్ గృహకల్పలో
మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

మొదటి పేజీ తరువాయి

కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ రెండు రోజుల్లో టెండర్ పిలిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ఒంగోలు నగరం అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరుకు అనుమతించిన మంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో మంత్రి వెంట వీఆర్వో విశ్వేశ్వరరావు, హౌసింగ్ పీడీ పేరయ్య, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సజ్జ పంటకు తేనే బంక తెగులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : సజ్జ పంటసాగు చేసిన రైతులు సజ్జ కంకి దశలో ఉన్నందున తేనె బంక తెగులు సోకే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని వేముల బండ గ్రామంలో సాగుచేసిన సజ్జ పంటను దర్శి కెవికె ఎస్ఎంఎస్ టి శ్రీనివాస్ రెడ్డి పంటలను పరిశీలించారు. సజ్జ, కంకి, వరి నారుమడుల లో రైతులు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం తిప్పేస్వామి, రైతులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ 2 తన్నీరు బాలాజీ తెలిపారు. మండలంలో మొత్తం 56 పాఠశాలలకు ఎన్నికలు నిర్వహించగా 52 పాఠశాలల్లో ఏకగ్రీవాలు జరిగాయి 4 పాఠశాలల్లో మాత్రమే ఎన్నికలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. మండలంలో 40 ఒక్క ప్రాథమిక పాఠశాలలకు గాను 38 పాఠశాలలు ఏకగ్రీవం 3 పాఠశాలలకు ఎన్నికలు నిర్వహించామన్నారు. మండలంలో మూడు ఉన్నత పాఠశాలలకు ఏకగ్రీవం జరిగిందని అన్నారు. 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు గాను 11 పాఠశాలలు ఏకగ్రీవం ఒక్క పాఠశాలలో మాత్రమే ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు.

పొగాకు రైతులు
ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

- పొగాకు బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్ బాబు

విశాలాంధ్ర-టంగుటూరు : ప్రపంచవ్యాప్తంగా పొగాకు వినియోగం తగ్గుతుందని వీలైనంతవరకు పొగాకు పండించే రైతులందరూ ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కేంద్ర మంత్రిత్వ శాఖ పొగాకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ బాబు అన్నారు. గురువారం టంగుటూరు పొగాకు బోర్డు వేలం కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పొగాకు రైతులు మరియు టంగుటూరు వర్జీనియా పొగాకు ఉత్పత్తిదారుల సంఘం వారు ఈ డి శ్రీధర్ బాబుకు శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. ఆయన సమక్షంలోనే టంగుటూరు పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి ఏ శ్రీనివాసరావుకు రైతులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బ్యారన్ మరియు పొలాలు అధిక కౌలు ధరలకు తీసుకోవద్దని బోర్డు నిర్ణయించిన ఆదికృత ప్రాంతం మరియు పరిమాణం లోబడే రాబోయే పంట కాలంలో పొగాకు సాగు చేయాలని రైతులకు సూచించారు. పొగాకు అక్రమ విక్రయాలలో పాల్గొనవద్దని హెచ్చరించారు. ప్రస్తుతం రైతుల వద్ద అధికంగా ఉన్న పొగాకు అమ్ముకొనుటకు అపరాధ రుసుము లేకుండా ప్రభుత్వం వారితో చర్చిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రాబోవు సీజన్కు పొగాకు పోటు సూచనలు పాటిస్తూ మంచి నాణ్యమైన పొగాకు పండించి మంచి లాభాలను పొందాలని రైతులను కోరారు. తదనంతరం పొగాకు వేలం కేంద్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొగాకు వేలం మేనేజర్ ఇన్‌ఛార్జి సెక్రటరీ దివి వేణుగోపాల్, పొగాకు బోర్డ్ ఒంగోలు ప్రాంతీయ అధికారి ఎం లక్ష్మణ్, రైతు సంఘం అధ్యక్షుడు పోతుల నరసింహారావు మరియు బోర్డు సిబ్బంది పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

హలో...ఆకాశవాణి మార్కాపురం కేంద్రం

రేడియో కేంద్రం ప్రారంభమై నేటికీ 31 వసంతాలు

విశాలాంధ్ర-మార్కాపురం : ఆకాశవాణి కేంద్రం ప్రజలకు చేరువై నేటికి సరిగ్గా 81 సంవత్సరాలు, ప్రజా సేవలో సుదీర్ఘమైన సేవలందిస్తూ శ్రోతల అభిమానాన్ని చూరగొనే కార్యక్రమాలను ప్రసారం చేస్తూ అందరి ఇళ్లలో, కార్లలో, సెల్ఫోన్లలో మీ అందరికీ తోడున్నానంటూ మార్కాపురం ఆకాశవాణి కేంద్రం వివిధ వర్గాల ప్రజల కోసం కార్యక్రమాలను ప్రసారం చేస్తోంది. గతంలో రేడియో ఉంటేనే ప్రసారాలు వినాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు యాప్ ఉంటే సెల్ఫోన్ ద్వారా మారుమూల గ్రామాల్లో సైతం ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఉన్నా మార్కాపురం రేడియో ప్రసారాలు వినొచ్చు. మార్కాపురం రేడియో కేంద్రంలో ప్రతిరోజూ రైతుల కోసం కిసాన్వాణి... యువత కోసం క్విజ్ టైమ్, కరెంట్ అఫైర్స్... మహిళల కోసం మహిళా భారతి, నాలుగు మంచి మాటల కోసం సూర్తి ముక్తావళి డాక్టర్ల తో సలహాలు, హలో ఎఫ్ఎంతో యువత కోరే పాటలు, ఇలా ప్రతి రోజు వినూత్న కార్యక్రమాలు ప్రసారం చేస్తూ జిల్లాలోని పశ్చిమ ప్రకాశం ముఖ్య కేంద్రమైన మార్కాపురం పట్టణంలో ఆకాశవాణి కేంద్రం ప్రారంభమై నేటికీ సరిగ్గా 31 సంవత్సరాలు. బహుజన హితాయా... బహుజన

సుఖాయా అంటూ విజ్ఞాన 0, వినోదం, చైతన్యం నినాదాలతో ఆకాశవాణి ప్రజలకు చేరువైంది. 1993 ఆగస్టు 9న నాటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కరరెడ్డి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. 101.5 మెగా హెడ్జ్ మార్కాపురం ఆకాశవాణి కేంద్రం ప్రారంభమైన తొలినాళ్లలో 75 కిలోమీటర్ల వరకు రేడియో ప్రసారాలు వినిపిస్తున్నాయి. అయితే ఆన్డ్రాయిడ్ సెల్ఫోన్లో ప్రసారభారతి న్యూస్ ఆన్ ఎయిర్ యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మార్కాపురం రేడియో ప్రసారాలు వినవచ్చు. బెంగుళూరు, చెన్నై నుంచి కూడా శ్రోతలు ప్రతిరోజూ ఫోన్లు చేసి తమకు ఇష్టమైన పాటలను అడుగుతుంటారు. ఎప్పటి కప్పుడు శ్రోతలు మెచ్చే విధంగా వినూత్న కార్యక్రమాలు ప్రసారం చేస్తున్నారు. స్థానికంగా జిల్లాలో ఉండే కళాకారులను, కవులను ప్రోత్సహించేందుకు జానపద రంజని, కవి సమ్మేళనం, కవితలను ప్రసారం చేస్తున్నారు. కేంద్రం ప్రారంభంలో ఉన్న అసిస్టెంట్ స్టేషన్ డైరెక్టర్లు వై.హెచ మంతరావు, ఆ తరువాత వచ్చిన కె.వి. హనుమంత రావు, కృష్ణకుమారి, పాండు రంగ, పి.సి.వి.సత్యనారాయణ, కృష్ణ మోహన్, ఎన్. సుధాకర్, దేవదాసు, చిట్టిబాబు, సూర్యప్రకాష్, చిట్టిబాబు, మహేష్, నాగేశ్వరరావు, ఖుద్దూస్, బేతా రామ సూర్యప్రకాశరావుతో పాటు ప్రస్తుతం ప్రోగ్రామ్ హెడ్గా ఉన్న పి ప్రశాంత్ కిరణ్, జి దివ్య శ్రోతలు మెచ్చే కార్యక్రమాలను ప్రసారం చేస్తుండటంతో ఆకాశవాణి ప్రజలకు చేరువైంది.

నేడు ఘనంగా జరగనున్న వేడుకలు :

ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన పశ్చిమ ప్రాంత కేంద్రమైన మార్కాపురం పట్టణంలో ఆకాశవాణి కేంద్రం ప్రారంభమై నేటికి 31 సంవత్సరాలు అయ్యింది. గత మూడు దశాబ్దాలకు పైగా ప్రజా సేవలో విస్తృతమైన సేవలు అందిస్తూ శ్రోతలు, సంగీత అభిమానుల్ని చూరగొనే కార్యక్రమాలను ప్రచారం చేస్తున్నాం. ప్రజలకు ఆకాశవాణి కేంద్రం ప్రారంభమై 31 ఏళ్ల అయిన సందర్భంగా ప్రోగ్రామ్ హెడ్ ప్రశాంత్ కిరణ్ గురువారం ఉదయం కేంద్రంలో 31 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కవులు, కళాకారులకు ప్రోత్సాహం పి ప్రశాంత్ కిరణ్ ప్రోగ్రామ్ హెడ్, ఏఐఆర్, మార్కాపురం మార్కాపురం ఆకాశవాణి కేంద్రం ద్వార జిల్లాలోని కవులను, కళాకారులను ప్రోత్సహిస్తున్నాం. తెరమరుగైపోతున్న జానపద కళాకారులను పిలిపించి వారిలోని కళను రికార్డు చేసి ప్రజలకు వినిపించి వారిని ప్రోత్సహిస్తున్నాం.

వివిధ పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్ల ఎంపిక

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని పలు గ్రామాలలో దోర్నాల హై స్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ దోర్నాల నందు పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగినది. దోర్నాల హైస్కూల్ నందు చైర్మన్ షేక్ ఖాదర్ వలీ,దోర్నాల మండలం హస్సనబాద గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన విద్యాకమిటి ఎన్నిక తెలుగుదేశం పార్టీ కైవసంఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్ పుచ్చకాయల పెద్దిరాజులు వైస్ చైర్మన్ నాయుడుపల్లి రాజేశ్వరి, కమిటీ చైర్మన్గా షేక్ హసీనా, వైస్ చైర్మన్గా సిహెచ్ సంధ్యారాణి ని,సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . మోడల్ స్కూల్ చైర్మన్ గా వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్గా. రూత్ వేరీ మేర్ఫీర్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా దోర్నాల కొత్తూరు గ్రామంలో

చైర్మన్ సింగా కేజీయ,వైస్ చైర్మన్ పానుగంటి రంగారావు, మపంచాయతీ సెక్రటరీ మోహన్ రావు ,హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జున్ రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, షేక్ మాబు, కొప్పుల వెంకటసుబ్బారెడ్డి, చంటి, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, రావి క్రింది సుబ్బారత్నం, మండల టిడిపి నాయకులు, జనసేన మండల కన్వీనర్ కే మురళి, షేక్ రఫీ పఠాన్ కాల్ షేక్ ఇస్మాయిల్, కడిమెట్ల శ్రీనివాస యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం స్థలంలో నిర్మిస్తున్న ఇంటిని తక్షణమే నిలిపివేయాలి

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తిలోని కొత్తపేట బజారులో శ్రీ సీతా రామచంద్రస్వామి వారి దేవస్థాన స్థలాన్ని అక్రమించి నూతనంగా నిర్మిస్తున్న ఇంటిని తక్షణమే ఆపవలసిందిగా చీమకుర్తి మున్సిపల్ కమిషనర్‌కి బిజెపి భవన నిర్మాణ సెల్ సభ్యులు గుండా శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. చీమకుర్తి కొత్తపేట బజారులో సర్వేనెం. 147/3 లో ఎలాంటి అనుమతులు లేకుండా చలువాది ఉమేష్ చంద్ర గుప్త నూతనంగా ఇంటిని కడుతున్నారు. ఆ ఇంటికి ఎలాంటి మునిసిపాలిటి వారి అనుమతులు లేవు మరియు గతంలో జన్మభూమి ద్వారా వేసిన సిసి రోడ్డును, రోడ్డుకు సంబందించిన శిలాపలకాన్ని, పంచాయతికి సంబంధించిన భావిని, మునిసిపాలిటి వారు తాగునీటి కొరకు వేసిన నీటి కొళాయిని తొలగించి మరియు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి గుడికి సంబంధించిన దాదాపు 16 గదుల స్థలాన్ని ఆక్రమించి మునిసిపాలిటీ వారి అనుమతులు లేకుండా ఇంటిని కటుతున్నారు. ఇతనికి ఉన్నటువంటి స్థలం రికార్డుల ద్వారా మొత్తం 21 గదులు మాత్రమే అయిననూ అది కోర్ట్ వివాదంలో ఉన్నది,మరి 38 గదుల స్థలం ఉన్నట్లుగా తప్పుడు కూడా లెక్కలు తయారు చేయించారని, అయిననూ సి.సి. రోడ్డును పగలకొట్టి, బాదిని పూడిపించి, నీటి కుళాయిని తొలగించి ఆ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ స్థలాన్ని ఆక్రమించి కడుతున్న ఇంటిని తక్షణమే నిలుపుదల చేసి శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ స్థలాన్ని విడిదీసి ఇప్పించాలని కోరారు.

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి మరియు ఉన్న మంచి నీటి కొళాయిని,సి.సి. రోడ్డును తొలగించి,భావిని పూడిపించి అక్రమాలకు పాల్పడిన వారిపైన వారికి సహకరించిన అధికారుల పైన చట్టపరమైన తగు చర్యలు తీసుకోవలసిందిగా బిజెపి బిల్డింగ్ వర్క్ సెల్ కార్యవర్గ సభ్యులు గుండా శ్రీనివాసరావు చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ కి గురువారం ఫిర్యాదు చేశారు.

విద్యా కమిటీ చైర్మన్‌గా కుంచాల ప్రసాద్

విశాలాంధ్ర-సింగరాయకొండ : శ్రీరామ్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి సుజాత ఆధ్వర్యంలో ఎస్ఎంసి ఎన్నికలలో కుంచాల ప్రసాద్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్గా ఇట్టా శ్రీలత ఎన్నికయ్యారు. ఈ సమావేశం లో కో ఆప్షన్ సభ్యులుగా ఏడుకొండలు నాగరాజు ఎన్నికైనారు. ఏడుకొండలు మధ్యాహ్నం భోజనం పథకంలో అదనపు సరకుల కోరకు ప్రతి నెల రూ. 3000 ఇస్తానని తెలిపారు. ఈ సమావేశం నందు ఉపాధ్యాయులు ఎం.ప్రభాకరెడ్డి, శ్రావణి, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బొట్లగూడూర్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా ప్రమీల

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని బొట్లగుడురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్గా చల్ల ప్రమీల, వైస్ చైర్మన్గా కేసనపల్లి హైమావతిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికైన విద్యా కమిటీని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కమ్మ మహేశ్వరరావు,కమ్మ నరసింహం, కోటపాటి రాజా, కోటపాటి రామ్మోహనావు, పిల్లల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంబాలదిన్నె హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్‌గా ఎర్ర సింగ్

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కంబాలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీకి గురువారం జరిగిన ఎన్నికల్లో చైర్మన్ గా ఎర్ర సింగ్ శ్రీనివాసులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చైర్మన్ గా రాయి మధులను ఏకగ్రీవంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకున్నారు. ఎన్నికైన విద్యా కమిటీలను మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య అభినందించారు. చుంచు కొండయ్య, ఏలూరి నరసింహారావు, గోళ్ళ వీరబాబు, ఏలూరి మహేశ్వరరావు, గోళ్ళ రమణయ్య, కొండలరావు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు దర్శి యువకుడి ఎంపిక

విశాలాంధ్ర-దర్శి : నెహ్రూ కేంద్రం సంఘటన్ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ తరపున కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఈ నెల15 ఢిల్లీలో జరగబోయే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు వసంతపురం సాయి శ్రీ హరి ప్రవీణ్‌ను నెహ్రూ యువ కేంద్రం ప్రకాశం నుండి ఎంపిక కావడం జరిగింది. రాష్ట్రం మొత్తంలో వివిధ జిల్లాల నుండి కేవలం నలుగురు సభ్యులు మాత్రమే ఎంపిక కావడం అందులో వసంతపురం సాయి శ్రీ హరి ప్రవీణ్ ఒకరు అని జిల్లా యువజన అధికారి కమల్ సా తెలిపారు.

పంటల నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటల వివరాలను పొలం వద్దకు వెళ్లి ఈ క్రాప్‌లో విధిగా నమోదు చేయించుకోవాలని, మండల వ్యవసాయ అధికారి కే ప్రసన్న రంగ లక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మునగపాడులో పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలను ఆయా గ్రామాల లోని రైతు సేవా కేంద్రాల్లో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుల చేత పంటల నమోదు చేయించుకో వాలన్నారు. రైతు పట్టాదారు పాస్ పుస్తకం నకలు తీసుకొని గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్నఎమ్మెల్యే, చైర్మన్

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మారెళ్ళ పంచాయతీ పరిధిలో గల గంగన్న పాలెం గ్రామానికి చెందిన పాపులూరు ఏసోబు, కోటి రత్నం దంపతుల కుమారుడు వరుడు రఘుబాబు, వధువు గోపిక వివాహ వేడుకలకు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మానంద రెడ్డి, సోమేపల్లి సుబ్బయ్య, పాల్గొన్నారు.

పాఠశాలల మేనేజమెంట్ కమిటీ చైర్మన్లు ఏకగ్రీవం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో గల ఆది ఆంధ్ర, ప్రాథమిక పాఠశాల హిందూ ప్రాథమిక పాఠశాలల స్కూల్ మేనేజమెంట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ల ను గురువారం ఆ పాఠశాలలో, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రాథమిక పాఠశాల స్కూల్ మేనేజమెంట్ కమిటీ చైర్మన్గా నిశనం రూతు, వైస్ చైర్మన్‌గా పిల్లి తిరుపతమ్మలును, ఏకగ్రీవంగా ఎన్నుకోగా, హిందూ ప్రాథమిక పాఠశాల కమిటీ చైర్మన్‌గా కల్లం సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్‌గా అగరం భూలక్ష్మీలను విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఏ పాఠశాల హెచ్ఎం గాయం కాశిరెడ్డి, ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్‌కేజె మస్తాన్, రహీం హెబ్బి పాఠశాల హెచ్ఎం బి కృపారావు, ఉపాధ్యాయులు జ్యోతి, భాగ్యలక్ష్మి, కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్ బాధితులకు సపోర్టు పరికరాలు అందజేత

విశాలాంధ్ర-మద్దిపాడు : మద్దిపాడు మండలం పన్నూరులో జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ మరియు నిర్మూలన కార్యక్రమాన్ని పన్నూరు విలేజ్ హెల్త్ హెల్త్ వెల్నెస్ సెంటర్ నందు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోరోసిస్ బాధితులకు ఉచితముగా సపోర్టు పరికరాలు అందించారు. కెల్లంపల్లి పన్నూరు వల్లయి పాలెం చలంకూరు శివరాయనపేట నిర్మాపురం తంగేళ్ళ నరసరాజుపాలెం ఫ్లోరోసిస్ బాధితులకు 30 మందికి లంబర్ బెడ్స్ నెక్ బెల్ట్ వాకర్స్ వాకింగ్ స్టిక్స్ వెస్టన్ కామెడీ స్టూల్ 30 మందికి ఉచితంగా అందించారు. ఎన్ పీపీ కన్సల్టెంట్ డాక్టర్ అనిల్ వైద్యాధికారిని డాక్టర్ సాయి రుచిత , అంజిరెడ్డి, ఎంపీహెచ్ఈఓ ఏడుకొండలు, పన్నూరు పంచాయతీ సెక్రెటరీ, పన్నూరు ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్, సూపర్‌వైజర్ శ్రీకాంత్ ఏఎన్ఎం ఎస్ కే ఆరిఫా శిరీష నవీన ఆశాలు దేవమ్మ మాధవి సుజాత దీనమ్మ ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వం నిధులు మంజూరుకు కృషి

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నగరపంచాయితీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరుకు కృషి చేస్తానని కూటమి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గురువారం దర్శి పట్టణంలోని 12వ వార్డులో సిమెంటు రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దర్శి అభివృద్ధి బాధ్యత నేను తీసుకున్నాను ఇప్పటికే నేను ప్రణాళికబద్ధంగా ముందుకు వెళుతున్నాను సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పాను. దర్శి ప్రజలు నన్ను ఆదరించారు నన్ను అభిమానించారు వారి అభిమానాన్ని నేను ఎన్నటికీ మర్చిపోలేను వెనుకబడిన దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు సంపూర్ణ సహకారం అందించాలని కోరాను అందుకు మన సీఎం చంద్రబాబునాయుడు సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని దర్శి అభివృద్ధి బాధ్యతను నీతో పాటు నేను తీసుకుంటానని మాట ఇచ్చారు. ఇక మన జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, జిల్లా అధికార యంత్రాంగం స్థానిక అధికారుల సహకారంతో ఈ ఐదేళ్ల కాలంలో దర్శి రూపురేఖలు మార్చాలన్నదే నా లక్ష్యమని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. దర్శిని సుందరంగా తీర్చిదిద్దేందుకు రోడ్లు, డ్రైన్లు తాగునీరు, పార్కుల సుందరీకరణ, విద్య, వైద్యం కోసం మన కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది దర్శి ప్రాంతంలో వలసలు నివా రించేందుకు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కేంద్ర నిధులతో పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి మంచినీరు ఇచ్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా దర్శి ప్రజలకు మేలు జరుగుతుందని ఆమె వివరించారు.

ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కమి షనర్ మహేశ్వరరావు, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రైతులకు కౌలు కార్డు తప్పనిసరి

తహసీల్దార్ ఎం.హరిబాబు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రతి కౌలు రైతుకు కౌలు కార్డు తప్పనిసరిగా అందజేయాలని యర్రగొండపాలెం తహసీల్దార్ ఎం.హరిబాబు అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు విఆర్ఓలు, విఏఏ లకు తహసీల్దార్ ఆధ్వర్యంలో కౌలు రైతుల కార్డులు జారీచేయుటపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ మాట్లాడుతూ విఆర్ఓలు, విఏఏలు గ్రామాల్లో పర్యటించి ప్రతి కౌలు రైతును గుర్తించి కౌలు కార్డులు అందచేయ్యాలని కోరారు. అదే విధంగా మండల వ్యవసాయ అధికారి కె .వి.శేషారెడ్డి మాట్లాడుతూ కౌలుకు పొలం తీసుకొని పంటలు వేసే ప్రతి రైతు కౌలు కార్డు తీసుకొని పంటలు సాగు చేయాలని తెలిపారు. కౌలు కార్డులు లేకుండా పొలం సాగుచేస్తున్న వారిని ఎటువంటి భరోసా ఉండదు కావున కౌలుకు పొలం తీసుకునే ప్రతి రైతు మీ గ్రామ విఆర్ఓను, విఏఏను సంప్రదించి కౌలు కార్డులు తీసుకోవాలని సూచించారు. ఈ కౌలు కార్డులు వలన భూ యజమానికి ఎటువంటి నష్టం వాటిల్లదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీటీ, ఆర్ఐ, ఎఇఒ, విఆర్ఓ లు, విఏఏలు పాల్గొన్నారు.

విద్యా కమిటీ చైర్మన్‌గా నాయబ్ రసూల్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో జెడ్పి హైస్కూల్ నందు గురువారం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు మరియు మాజీ విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విద్యా కమిటీ చైర్మన్ గా పఠాన్ నాయబ్ రసూల్,వైస్ చైర్మన్ కొదమల మేరీ,అలానే ఎలిమెంటరీ స్కూల్ చైర్మన్ దేగ వెంకటకృష్ణ,వైస్ చైర్మన్ షేక్ షర్మిల,హరిజన పాలెం స్కూల్ చైర్మన్ కళ్ళు రాజశేఖర్, నాగులూరి అంజమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్,వైస్ చైర్మన్ కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి సౌజన్యంతో మాగుంట చారిటబుల్ ట్రస్ట్ - ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మహిళలు స్వయం సమృద్ధి సాధించి, మహిళ సాధికారత దిశగా ఎదుగుటకు 24 కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఈ కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలలో శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు. ఈ క్రమంలో గురువారం సింగరాయకొండ మండలం,ఊళ్లపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాగుంట చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి పుచ్చలపల్లి సాగర్ రెడ్డి పాల్గొని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు స్వతంత్రంగా ఎదగాలనే ఉద్దేశంలో కుట్టు మిషన్ శిక్షణ, బ్యూటీషన్ లాంటి కోర్సులు అందిస్తున్నామని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మోటుపల్లి కిషోర్,ఊళ్లపాలెం సర్పంచ్ పాకనాటి అనసూర్యమ్మ, ,న్యాయ న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, స్థానిక టి డి పి నాయకులు బాయిరెడ్డి మురళి,కానాల బాలాజీ, నూతలపాటి కృష్ణ చైతన్య, అక్కల ప్రసాద్ రెడ్డి, ధన్యాసి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలో స్కూల్ మేనేజమెంట్ కమిటీ ఎన్నికల ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ ఎస్.సాంబ శివరావు తెలిపారు. మండలంలో ప్రాథమిక పాఠశాలలు 59, ప్రాథమికోన్నత పాఠశాలలు 2, ఉన్నత పాఠశాలలు 7 కలిపి మొత్తం 70 పాఠశాలలు ఉన్నాయన్నారు. అందులో 63 పాఠశాలల్లో కమిటీ ఎన్నిక జరిగిందని, వద్దిపాడు, ఎన్ఎస్‌పల్లి జనరల్, సంగాపురం ఏఏ, మల్లంపేట బీసీ మరియు జనరల్, వల్లభనేనిపల్లి ఎస్సీ, తెల్లబాడు పాఠశాలల్లో సభ్యులు లేక ఎన్నిక జరగలేదన్నారు. నిలిచిన చోట ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్నిక మరలా నిర్వహించనున్నట్లు ఎంఈఓ తెలిపారు.

ప్రభుత్వ భూములు పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని పారిశ్రామిక కారిడార్‌లోని భూములను జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ గురువారం పరిశీలించారు. ముందుగా ఆయన ఎంఎస్ఎంఈ పార్క్‌ను, విమానాశ్రయాన్ని పరిశీలించారు. కనిగిరి ఆర్‌డీఓ జాన్ నిర్వీన్ మండలంలో మొత్తం 25 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఏపీఐఐసీకి 2300 ఎకరాలు అప్పజెప్పగా అందులో ఎంఎస్ఎంఈ పార్క్‌కు 43 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. అదే విధంగా విమానాశ్రయానికి ఇప్పటికే 135 ఎకరాల భూమి ఉండగా అదనంగా 415 ఎకరాల భూమిని రెవెన్యూ సిబ్బంది ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. సివిల్ సప్లయ్ రేషన్, కౌలు కార్డులు, ఈ పంట నమోదుపై రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని తహసీల్దార్ రమాదేవిని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ జాన్ నిర్వీన్, తహసీల్దార్ రమాదేవి, డీఐఎస్ రాజేంద్రప్రసాద్, సర్వేయర్ మస్తాన్, లైసెన్స్ సర్వేయర్ వెంకట్రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

10,11 తేదీల్లో జిల్లాలో ఎంపీ మాగుంట జిల్లాలో పర్యటన

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి ఈనెల 10,11 తేదీలలో జిల్లాలో పర్యటించనున్నారు. 10వ తేదీన ఉదయం 8గంటలకు మాగుంట కార్యాలయంలో ఎంపీ మాగుంట ప్రజలకు అందుబాటులో ఉంటారు. అనంతరం దర్శిలోని కురిచేడు రోడ్డులోగల పిటిఎస్ కన్వెన్షన్ హాలో జరిగే తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మారెడ్డి శ్రీనివాసులరెడ్డి కుమార్తె వేడుకలలో స్థానిక నియోజక వర్గం ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీతో కలిసి పాల్గొననున్నారు. 11వ తేదీన ఉదయం కర్నూల్ రోడ్డులోని గుప్తాస్ గోల్డ్ హౌస్ షోరూం ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు.అనంతరం గుంటూరు రోడ్డులోని ఎంఎఫ్ ఫంక్షన్ హాలులో జరిగే నూతన ఆర్యవైశ్య సంఘ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

ఎస్ఎంసీ చైర్మన్‌గా బల్లికురవ శ్రీలత

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని పేర్నమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నిక గురువారం జరిగింది . ఎస్ ఎం సి కమిటీ చైర్మన్ గా బల్లికురవ శ్రీలత వైస్ చైర్మన్ గా తన్నీరు శ్రీను ను ఎన్నుకున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు వి పార్వతి శాంతి తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసికమిటీ చైర్మన్ శ్రీలత మాట్లాడుతూ తమ శక్తి వంచన లేకుండా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించి విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కొల్లా నారాయణరావు పివిఎస్ఎన్ మూర్తి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకులం బాలికల పాఠశాలలో చైర్మన్‌గా మాల్యాద్రి

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఎస్ఎంసి ఎలక్షన్ నిర్వహించారు చైర్మన్ గా జి మాల్యాద్రి వైస్ చైర్మన్‌గా బూసయ్య లను పేరెంట్స్ కమిటీ ఎన్నుకున్నారు అనంతరం వైస్ ప్రిన్సిపాల్ ఎం ఓ సుధా వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. సీఆర్టీలు వంశీ పిడి సుధా మాధురి పద్మావతి అంజలి కుమారి నర్సమ్మ పాల్గొన్నారు.

కౌలు కార్డుల జారీ వేగవంతం చేయండి

పీసీపల్లి తహసీల్దార్ ఉష



విశాలాంధ్ర-పీసీపల్లి : కౌలు రైతుల కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని తహసీల్దార్ సిహెచ్ ఉష రెవెన్యూ వ్యవసాయ సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ వ్యవసాయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీఆర్వోలు వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి కౌలు రైతులకు భూ యజమానులకు కౌలు కార్డులపై అవగాహన కల్పించి కౌలు కార్డులను జారీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఈఓ పుల్లయ్య వీఆర్వోలు గ్రామ వ్యవసాయ సహాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్య ముఠాపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి

ఎస్పీకి దళిత నేత నీలం ఫిర్యాదు

విశాలాంధ్ర-ఒంగోలు: దళితుల పంటను ధ్వంసం చేసి దురాక్రమణ చేసిన వైసీపీ నాయకుడు ఎడ్ల మల్లయ్య ముఠానుపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కు ఫిర్యాదు చేశారు. గురువారం ఎస్సీ ఎస్టీ బాధిత మహిళలతో కలిసి ఎస్పీ చాంబర్లో గత నెల 14వ తేదీ దళితుల భూమి ఆక్రమించి పంటను ధ్వంసం చేసి దౌర్జన్యానికి పాల్పడిన ముఠాపై మూడు వారాలైన తాళ్లూరు ఎస్సై విజయ్ కుమార్ నిందితులతో కుమ్మక్కై కేసు కట్టలేదన్నారు. తాళ్లూరు మండలం చింతలపాలెం లో 60 ఎకరాల ప్రభుత్వ భూమి కమ్మ కులస్తులు సాగు చేసుకుంటుండగా కేవలం పది ఎకరాలు భూమిని మాల, మాదిగ, ఎరుకుల కులాలకు చెందిన వ్యక్తులు సాగు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో 2021 సంవత్సరంలో ఇదే కులానికి చెందిన లేళ్ల బ్రహ్మయ్య ముఠా ఇదే భూమిని ఆక్రమించుకొని దౌర్జన్యానికి పాల్పడగా క్రైమ్ నెంబర్ 155/21 ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయింది ప్రస్తుతం కోర్టులో విచారణ జరుగుతున్నది. ఈ క్రమంలో మరల ఇదే భూమిని కమ్మ కులానికి చెందిన మరో వైసీపీ నాయకుడు ఎడ్ల మల్లయ్య ముఠా దళితులు పండించుకున్న సజ్జ పంటను ట్రాక్టర్లతో తొక్కించి అడ్డుపడిన ఎస్సీ, ఎస్టీ మహిళలను దూషించి చంపుతామని బెదిరించిన ఘటనపై తాళ్లూరు ఎస్సై విజయ్ కుమార్ భూకబ్జాదారులతో కుమ్మక్కై సివిల్ వివాదం అంటూ ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయలేదు తాళ్లూరు ఎస్సై విజయ్ కుమార్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయకపోవడంపై అప్పటి దర్శి డిఎస్పి అశోక్‌వర్ధన్ రెడ్డికి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయాలని తాళ్లూరు ఎస్సైకి ఆదేశించారు. కానీ తాళ్లూరు ఎస్సై మరింత రేటు పెంచుకొని గొడుగు పడుతూ కేసు నమోదు చేయలేదు. మరలా బాధితులు గత నెల 29వ తేదీన జిల్లా ఎస్పీకి గ్రీవెన్స్ సెల్లులో ఫిర్యాదు చేశారు. దర్శి సిఐకు ఎస్పీ కార్యాలయం వారు ఫిర్యాదు పంపించిన నేటి వరకు తాళ్లూరు ఎస్సై కేసు రిజిస్టర్ చేయలేదన్నారు. 2021 వ సంవత్సరంలో ఇదే ఎస్సీ ఎస్టీల భూమిని ఆక్రమించిన లీల బ్రహ్మయ్య ముఠాపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినప్పుడు టీడీపీ పాలనలో మరల ఇదే ఎస్సీ ఎస్టీల భూమిని వైసీపీ నాయకుడు ముఠా ఆక్రమించి దౌర్జన్యానికి పాల్పడితే ఎందుకు ఎస్సీ ఎస్టీ కేసు తాళ్లూరు ఎస్సై విజయ్ కుమార్ నమోదు చేయడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఫిర్యాదులను ఎటువంటి విచారణ లేకుండానే ఎఫ్ఐఆర్ కట్టవలసి ఉందని కానీ ఎస్సీ ఎస్టీల పంటను ధ్వంసం చేసి చంపుతామని బెదిరించి ముఠాపై తాళ్లూరు ఎస్సై విజయ్‌కుమార్ కేసు పెట్టకపోవడం నేరమన్నారు.

ఎస్పీ ని కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య మరియు బాధ్యత మహిళలు ఉన్నారు.

ఘనంగా చిన్న మల్లేశ్వర స్వామి శివాలయం వార్షికోత్సవం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని జమ్మలమడక గ్రామంలో దుర్గా సమేత చిన్న మల్లేశ్వర స్వామి శివాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పల్లి వెంకాయమ్మ లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆలయంలో పూజారులు వేసిన హోమగుండం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అగ్ని హోమం వద్ద దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కాపా రమణారెడ్డి ,సుగుణ దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె సి ఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, బంక నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ సంగం జిల్లా ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, చాగంరెడ్డి కొండారెడ్డి, నల్లమోలు వెంకటేశ్వర్లు,గోపన బోయిన శ్రీనివాసరావు, సోమేపల్లి సుబ్బయ్య, అన్నపురెడ్డి బిక్షాల్ రెడ్డి, గొంది వెంకట అప్పారెడ్డి, దుగ్గి నేని వెంకటేష్ బాబు, వేముల శ్రీనివాసరావు, కందిమల్ల గీతాంజలి, వంగల శ్రీనివాస రెడ్డి, ఇరుగుల కొండారెడ్డి, అబ్బన అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-ఒంగోలు: ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని శ్రీ ప్రతిభ విద్యాసంస్థలు, స్టెప్, జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల వద్ద నుండి పేర్నమిట్ట వరకు 1500 మంది యువతీ యువకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముఖ్య కార్య నిర్వాహణాధికారి ఎంవిఎస్ లోకేశ్వరరావు మాట్లాడుతూ దేశ 75 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం పేర్కొన్నారు. అనంతరం యువతతో ప్రతిజ్ఞ చేయించి 1500 మంది యువతతో 75 అడుగుల జాతీయ పతాకంతో తిరంగా యాత్రను నిర్వహించారు. శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత మంచి క్రమశిక్షణతో మెలిగి దేశం పట్ల భక్తి భావాలు కలిగి ఉండాలన్నారు. స్టెప్ మేనేజర్ పువ్వాడ శ్రీమన్నారాయణ, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ ఆఫీసర్ కమల్ షా, శ్రీ ప్రతిభ విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లూరి సీతా రామాంజనేయులు, స్టెప్ అకౌంటెంట్ జి బి ఆర్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఒంగోలు అభివృద్ధి వేగవంతం చేయాలి

ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

విశాలాంధ్ర-ఒంగోలు: గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన ఒంగోలు అభివృద్ధిని వేగవంతం చేయాలని బిజెపి ఒంగోలు నియోజక వర్గం కన్వీనర్ యోగయ్య యాదవ్ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ను కోరారు. గురువారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల ను యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా యోగయ్య యాదవ్ మాట్లాడుతూ ఒంగోలు నుండి క్రొత్త పట్నం మధ్యలో ఉన్న బకింగ్ హామ్ కాలువ మీద బ్రిడ్జి సత్వరమే పూర్తి చేయాలని కోరారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు లో గత ప్రభుత్వ హయాములో కొట్టుక పోయిన గేట్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి నీరు సముద్రము పాలు కాకుండా కాపాడి ఒంగోలు ప్రజల చిర కాల కోరిక ఐన ప్రతి రోజు మంచి నీరు అందించాలని కోరారు.

విద్యా కమిటీ చైర్మన్‌గా సురేష్

విశాలాంధ్ర-మద్దిపాడు : మండల కేంద్రమైన మద్దిపాడు ఎస్సీ కాలనీలోని ఏ ఏ ప్రాథమిక పాఠశాల విద్య కమిటీ చైర్మన్ గా గురిజాల సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గురువారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వయోలా తెలిపారు. అదేవిధంగా వైస్ చైర్మన్ గా గంది అన్నమ్మ లు ఏకీగ్రీవంగా ఎన్నికయ్యారు .పాఠశాల కన్వీనర్ గా ప్రధాన ఉపాధ్యాయురాలు వయోల వ్యవహరించారు . 15 మంది కమిటీ సభ్యులను గ్రామ పెద్దల సమక్షంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రధాన ఉపాధ్యాయురాలు వయోల తెలిపారు . ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిలు ఎస్ నందివర్ధనమ్మ,ఏ సత్యవతి,సిహెచ్ కోటేశ్వరమ్మ, మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య గ్రామ పెద్దలు గురిజాల ఆమోస్,గురిజాల కాటయ్య, గురజాల బాబురావు, గురిజాల రాజు,గురిజాల ప్రసాద్,కొండ్రు హనూక్ కొండ్రు జాన్ కొండ్రు రూబెన్, గంది నోవాహు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-సింగరాయకొండ : మండలంలోనిపాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఉదయం పూట 6 నుండి 10 తరగతుల వరకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

తదుపరి 15 మంది సభ్యుల నుండి కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లను ఎన్నుకోవడం జరిగింది. పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులుగా వాయల.తిరుపతి , ఉపాధ్యక్షురాలుగా పులి ధనలక్ష్మిఎంపికయ్యారు. ఎంపికైన పాఠశాల యాజమాన్య కమిటీ చేత ప్రధానోపాధ్యాయులు శ్రీ డి.వి.ఎస్ ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎన్నికైన కమిటీని అభినందించారు.

ఆలయ భూములకు కౌలు వేలం

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని చెరుకూ రులో వేంచేసియున్న శ్రీశ్రీ విక్రమ, అగస్త్యేశ్వర స్వామి వార్ల దేవస్థాన భూములు 35.65 ఎకరాలకు బహి రంగ వేలంను దేవస్థా నంలో గురువారం నిర్వ హించారు. రైతులు ధరా వత్తు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. గత సంవత్సరం కౌలు ఆదాయం రూ.6,02,500 కాగా ప్రస్తుత వేలంలో రైతులు రూ.6,61,500 భూములను దక్కించుకున్నారు. వేలంలో కౌలు ఆదాయం రూ.59 వేలు అధికంగా వచ్చిందని, ఇది దశాబ్ద కాలంలోనే అధికమని ఆలయ కార్యనిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య తెలిపారు.

దేవస్థాన హుండీ లెక్కింపు: స్వామివారి దేవస్థానంలో హుండీ లెక్కింపు దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. వేణు గోపాలరావు పర్యవేక్షణలో చేయగా రూ.48,392 వచ్చిం దని ఆలయ ఈఓ మల్లవరపు నాగయ్య తెలిపారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ దాసరి రామకృష్ణ, నారా యణ స్వామి, సాంబయ్య, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, శివరా మయ్య, అర్చక స్వాములు, సిబ్బంది, భక్తులు ఉన్నారు.

పాఠశాలల్లో యాజమాన్య కమిటీల ఎంపిక పూర్తి

విశాలాంధ్ర-పర్చూరు: ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాల యాజమాన్య కమిటీలకు, చైర్మన్‌లను ఎంపిక పూర్తి అయినది. నూతనంగా ఎన్నికైన చైర్మన్‌లకు అభినందనలు తెలిపారు. స్థానిక ఎంపియూపి పాఠశాల కమిటీ చైర్మన్‌గా షేక్ మాబున్నీసా, వైస్ చైర్మన్‌గా మనోజ్‌కుమార్, గురుకుల పాఠశాల చైర్మన్‌గా కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

స్కూల్ విద్యా కమిటీ చైర్మన్‌గా రేణుకయ్య

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని పేటేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్‌గా జంపాని రేణుకయ్య,ఉపాధ్యక్షులుగా నలుకుర్తి నలోమి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువారం తెలిపారు.ఈ సందర్భంగా 13 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.అనంతరం హైస్కూల్లో మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు సమావేశంపై స్కూలు అభివృద్ధి, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం,తదితర అంశాలపై చర్చించినట్లు హెచ్ఎం తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు,హెచ్ఎం ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులను గ్రామ పెద్దలు,టిడిపి నాయకులు,డి.వి.ఎస్.ఆర్ శాస్త్రి, పి.కోటేశ్వరరావు, కోదండరాం,శేషగిరిరావు,నాగరాజు,నరేంద్ర ప్రతాప్,వినోద్, రాంబాబు,లూథర్,పసి,వీరాంజనేయులు,శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

ఈ-క్రాప్ పొలంబడి కార్యక్రమంపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - రేపల్లె : సబ్ డివిజన్ పరిధిలోని విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్లకు ఈక్రాప్ గ్యాప్ పొలంబడిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారని రేపల్లె వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆర్.విజయబాబు తెలిపారు. గురు వారం రేపల్లె మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్లకు, ఈ క్రాప్ గ్యాప్ పొలంబడి కార్యక్రమంపై శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట అనేది పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకునేలా విలేజ్ అగ్రికల్చర్ అసి స్టెంట్లు చూడాలన్నారు. ఈ పంటలో నమోదు తీసుకున్న రైతులకు ప్రభుత్వం అందించే పంట నష్టపరిహారం, పంట బీమా, పంట కొనుగోలు, పంట రుణాలు, అన్న దాత సుఖీభవ పథకాలు వస్తాయని తెలిపారు.రైతు సేవా కేంద్రాల్లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులుకి అందు బాటులో ఉండాలని సూచించారు. గ్యాపు పొల ంబడి అనేది తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధిం చవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నగరం మండల అగ్రిక ల్చరల్ ఆఫీసర్ రమేష్ బాబు,భట్టిప్రోలు మండల వ్యవ సాయశాఖ అధికారి మీరయ్య,చెరుకుపల్లి వ్యవసాయ శాఖ అధికారి బాలాజీ గంగాధర్,నిజాంపట్నం మండల వ్యవసాయ అధికారి శారద,వేమూరు అధికారి సునీత, కొల్లూరు వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు,రేపల్లె హబ్ మేనేజర్ వాగోలు బుష్, ఏఈఓలు,వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ప్రశాంతంగా పాఠశాల కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర - వేమూరు : ప్రభుత్వ పాఠశాలల్లో పాలక వర్గ అభివృద్ధి కమిటీ ఎన్నికలు వేమూరు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు పాలకవర్గ కమిటీ సభ్యుల ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మండలంలో కుచెల్లపాడు హైస్కూల్లో కోరం లేక ఎన్నిక వాయిదా పడగా మిగిలిన పాఠశాలల్లో యధావిధిగా అభివృద్ధి కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎంఈఓల పర్యవేక్షణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను ఒక చోటకు చేర్చి పాలకవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జంపని హైస్కూల్ కమిటీ చైర్మన్‌గా వేల్పుల విజయబాబు, వైస్ చైర్మన్‌గా నంగలం శివనాగ లక్ష్మీ తిరుపతమ్మ, వేమూరు హైస్కూల్ చైర్మన్‌గా వేమూరి బాజీ, వైస్ చైర్మన్‌గా మానికల శ్రీపావని, పెరవలి హైస్కూల్ చైర్మన్‌గా పులివర్తి చిరంజీవి, వైస్ చైర్మన్‌గా పెరవలి జయలలిత, చావలి హై స్కూల్ చైర్మన్‌గా వెలివేల శివ నాగేశ్వరరావు, వరహాపురం హైస్కూల్ చైర్మన్‌గా ఆరుమళ్ళ దేవరాజ్‌లు అదేవిధంగా మండల ప్రాథమిక పాఠశాలలో పాఠశాల కమిటీల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రక్రియను మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు, రోజ్ ల్యాండ్, ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల కమిటీల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తమ ఆధిపత్యాన్ని చాటు కోవడం పట్ల పార్టీ ముఖ్య నాయకులు నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలకు అభినందనలు తెలియజేశారు.

అక్రమ ఓడీలు రద్దు చేయాలి

విశాలాంధ్ర - చీరాల : ఆర్టీసీ డిపోలో అక్రమంగా కొనసాగుతున్న అక్రమ ఓడీలను రద్దు చేయాలని నోటీసు బోర్డు ద్వారా సీనియారిటీ ప్రాతిపదికన ఓడీలను పూరించాలని బాపట్ల జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి వై.ఎస్ రావు అన్నారు. గురువారం చీరాల ఆర్టీసీ బస్టాండు ఆవరణలో అక్రమ ఓడిలను రద్దు చేయాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ రావు మాట్లాడుతూ కార్గో డిఎమ్ఈ ప్రవీణ్ అతని విధులను మరచి యూనియన్ కార్యకలాపాలు నిర్వహించ డంపై చర్యలు తీసుకోవాలని ఈపికె,కేఎమ్ పీఎల్ పై కౌన్సిలింగ్ చేసే ముందు వారి సమస్యలు ప్రస్తావించాల న్నారు. వెహికల్ కండిషన్ మెరుగు పరచి,డ్యూటీ డివియేషన్ పై సమన్యాయం చేయాలన్నారు. 1/2019సర్క్యులర్‌ను అమలు చేయాలని, గ్యారేజ్‌లో వున్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలుగజేసుకొని డిపో సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ శ్రీనివాసరావు, బాపట్ల డిపో కార్యదర్శి నరసింహారావు, గ్యారేజి కార్యదర్శి మురళీ, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి తోడుగా ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆపదలో ఉన్న వారిని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకుంటుందని ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి పేర్కొన్నారు. బాపట్ల పట్టణం 15వ వార్డు శృంగారపురం త్రొవ్వ కాలవ రోడ్డు వెంబడి నివాసం ఉండే రాజోలు శ్రీనివాసరావు ప్రమాదవశాత్తు కాలు తొలగించడంతో వైద్య ఖర్చులకు కూడా నగదు లేక ఆర్థిక ఇబ్బందులతో ఉన్న బాధితుడికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ శృంగారపురంకు చెందిన రాజోలు శ్రీనివాసరావు వృద్ధాప్యంకు చెందిన తల్లితో అద్దె నివాసంలో నివసిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో అని వార్య కారణాల రీత్యా ఎడమ కాలును వైద్యులు తొలగించారన్నారు. తల్లి పింఛన్ మీద ఆధారపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాధితుడికి సహాయం అందించాలని పలువురు కోరడంతో ఆర్గనైజేషన్ సభ్యులు సహాయ సహకారాలతో బాధితుడికి ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బత్తుల సురేష్,ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు సరాలశెట్టి నాగరాజు,బండి శ్రీని వాసరావు, కొళ్ళపూడి కుమార్,విన్నకోట శ్రీనివాసరావు, భీమా కోటేశ్వరరావు,కందులు శ్రీకాంత్,అశోక్ కుమార్,తన్నీరు గోపి తదితరులు పాల్గొన్నారు.

డయేరియాపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ జారీ చేసిన సూచనలు మేరకు రేపల్లె రూరల్ మండలం నల్లూరు నార్త్ గ్రామంలో స్టాప్ డయే రియా క్యాంపెయిన్ గ్రామ ప్రజలకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారని గ్రామ కార్యదర్శి ఆబిద్ హుస్సేన్ తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి అతిసార వ్యాధి ప్రబల కుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్ర మాలు ప్రారంభించారు. ముఖ్యంగా 0-5 సంవత్సరాలు వయసు గల పిల్లలు గల కుటుంబాలను సందర్శించి ప్రతి ఇంటికి 2 ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు,14 రోజులకు సరిపడా జింక్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. నల్లూరు నార్త్ గ్రామంలో గురువారం జరిగిన కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆబిద్ హుస్సేన్ పర్యవేక్షణలో హ్యాండ్ వాష్ చేతులు శుభ్రపరచుకుంటే ఎలాంటి ఆరోగ్యకరమైన జీవి తం జీవించవచ్చు అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు, పంచా యతీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్య కమిటీలు ఏర్పాటు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో యాజమాన్య కమిటీలు ఏర్పాటు ప్రశాంతంగా నిర్వహించారు. ఎంఈఓ చిలుకూరి గోపి ఎంపికలు పారదర్శకంగా, వివాదరహి తంగా జరిగేలా ఎప్పటి కప్పుడు తగుసూచనలు చేశారు. ఎలాంటి వివాదాలు లేకుండా పోలీసు శాఖ తగు చర్యలు తీసుకున్నారు. యద్దనపూడి ఉన్నత పాఠశాల చైర్మన్‌గా బొబ్బేపల్లి జయ అనంతవరం ఉన్నత పాఠశాల చైర్మన్‌గా హరిదాసుల రామజ్యోతి, గన్నవరం ఉన్నత పాఠశాల చైర్మన్‌గా దేవరకొండ నాగేశ్వరరావు, జాగర్లమూడి ఉన్నత పాఠశాల చైర్మన్‌గా కె.ప్రభావతి, పూనూరు ఉన్నత పాఠశాల చైర్మన్‌గా బి.శిలువరాజులను సభ్యులు ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లపనేని రంగయ్య చౌదరి,కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, వజ్జా సుబ్బరామయ్య, కోయ సతీష్,కర్లపూడి నారాయణస్వామి, సింగ్ చంద్రశే ఖర్, ఈరవనేని వాసు, వంకాయలపాటి సుబ్బారావు, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, ఈదల అనిల్ కుమార్,సతీష్, నిమ్మల సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు, రావి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీఎం ఎస్ఎంసీ చైర్మన్‌గా సరస్వతి

విశాలాంధ్ర - చీరాల : కేజీఎం గర్ల్స్ హైస్కూల్ చీరాల పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్‌గా ఆకుల సరస్వతి ఎన్నికయ్యారు.గురువారం పాఠశాలలో జరిగిన ఎస్ఎంసి ఎన్నికల్లో ఆకుల సరస్వతిని చైర్మన్‌గా,గూడూరి కిషోర్ బాబుని వైస్ చైర్మన్‌గా కమిటీ సభ్యులుగా రమాదేవి, వరలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, జ్యోతి, నందకు మార్, నీలిమ, లక్ష్మీ ప్రసన్న, సబీనా, ఇస్సాకు, సంసున్నీసా, రవికుమార్, ధనలక్ష్మి, తులసి లను సభ్యులు ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ చైర్మన్ ఆకుల సరస్వతి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని పిల్లలందరూ బడిలో ఉండే విధంగా చూస్తా మని పిల్లలకు గుణాత్మక విద్య అందేలా చేస్తామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహనరావు, ఉపాధ్యాయులు పివి బాబు, జయచంద్ర, సుబ్బయ్య, కృష్ణారెడ్డి, సుజాత, అపర్ణ, శ్రీదేవి పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా ఉప్పలదిన్నే గోపీనాథ్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పాఠశాల అభివృద్ధికి కావలసిన వసతులు సమకూర్చటంలో శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గోపీనాథ్ పేర్కొన్నారు.పట్టణంలోని శ్రీనివాస కాలనీలో పురపాలక సంఘ ఎస్ఎన్‌పి ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన అభివృద్ధి కమిటీ ఎన్నికలలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షురాలుగా కత్తులు వెంకటేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టుగా ఎన్నికల పరిశీలకులు రమేష్ బాబు ప్రకటించి నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ ఉప్పలదిన్నే గోపీనాథ్ మాట్లాడుతూ పిల్లలకు అందవలసిన పోషక ఆహార పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.ప్రత్యేక నమూనా పాఠశాలగా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని ప్రకటించారు. నూతన కమిటీ సభ్యులుగా ఈ కోటమ్మ,కే.భవాని, సాయి బాబు, ఏ బాలసుందరి,చల్లా దుర్గ, వై మేరీ,సోలోమాను, పి.గోపి,చల్లా రాములమ్మ ఎంపికైనట్లుగా ఎన్నికైన అధికారి ప్రకటించారు. నూతన కమిటీకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం.రేవతి అభినందనలు తెలిపారు.

ఎక్స్ మిలిటరీ కాలనీ పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్‌గా గుడిమోటి రజనీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం గ్రామం పరిధిలోని ఎక్స్ మిలిటరీ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలో విద్యా కమిటీ ఛైర్మన్‌గా గుడిమోటి రజనీ, వైస్ ఛైర్మన్‌గా నత్తల డేవిడ్ లను కమిటీ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అలాగే పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల హెచ్ఎంను తెలిపారు. నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షాహినా సుల్తానా, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పలువురు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఏకగ్రీవంగా ఎస్ఎంసీ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర- వేటపాలెం : పందిళ్ళపల్లిలో స్థానిక జడ్పీహెచ్ పాఠశాలలో గురువారం ఎస్ఎంసి ఎన్నికలు ప్రధానోపాధ్యా యుడు ఎం.శేఖరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. చెరుకూరి రాంబాబు ఛైర్మన్‌గా బండ్ల భారతి వైస్ ఛైర్మన్‌గా ఇతర సభ్యులుగా మరో 13 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముందుగా ప్రతి తరగతి నుంచి ముగ్గురు చొప్పున ప్రతినిధుల్ని ఎన్నుకున్నారు.బుద్ధి మోహన్‌రావు, గుంటూరు శివ శంకర్,కటకం వెంకట నారాయణారావు, లలితా పరమేశ్వరి,భవానీ దేవి,చైతన్య ఎద్దు రత్నం,శవనం విజయవర్ధన్ రాజు,లక్ష్మీ నర సింహం పర్యవేక్షించారు. పాఠశాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది.

ఎస్సీ,ఎస్టీ ఉప కులాల వర్గీకరణ క్రిమిలేయర్ రాజ్యాంగ విరుద్ధం

దోవా రమేష్ రాంజీ

విశాలాంధ్ర - రేపల్లె : క్రిమిలేయర్‌ను అమలు చేస్తూ ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను ఉపకలాల వారీగా వర్గీకరించి రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న రాజ్యాధికార సాధనకు గొడ్డలి పెట్టు వంటిదని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ ధ్వజమెత్తారు. గురువారం రేపల్లె పట్టణంలోని జైభీమ్ రావ్ భారత్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఈ దేశంలో రిజర్వేషన్ల వ్యవస్థను పూర్తిగా ఎత్తివేసి, మనువాద పాలనను అమలు చేయటానికి ఇటు వంటి తీర్పులను ఉన్నత న్యాయస్థానం ద్వారా చెప్పించడం గర్హనీయమన్నారు. ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలకే పరిమితమైన విభజన వాదంను దేశవ్యాప్త సమస్యగా మార్చి ఎస్సీ,ఎస్టీ వర్గాల విద్యావంతులు, మేధావులు, రాజకీయ పార్టీల ప్రతినిధులను ముక్తకంఠంతో సుప్రీం తీర్పును వ్యతిరేకించేలా ఒక తాటిపైకి తీసుకురావడాన్ని అంబేద్కర్ వాదులుగా హర్షిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై మాజీ న్యాయమూర్తి హైకోర్టు, ప్రముఖ న్యాయవాది జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ అప్పీలుకు వెళ్లనున్నట్లు తెలియజేశారు. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ రాజ్యాంగం ఆర్టికల్ 341కి చట్ట సవరణ చేస్తూ పార్లమెంట్లో 2/3 మెజారిటీ సాధించాలని, రాష్ట్రపతి ఉత్తర్వులు ద్వారానే అమలు సాధ్యమని నిబంధనలు చెబుతున్నప్పటికీ, సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులు ధర్మాసనం రాజ్యాంగం పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదం లేకుండా రాష్ట్రాల్లో పరిపాలనలో ఉన్న రాజకీయ పార్టీలు ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించి క్రిమిలేయర్ విధానంతో అమలు చేసుకోవచ్చని తీర్పులను ఇస్తూ ఆదేశాలను ఇవ్వడం శోచనీయమన్నారు. దేశంలో దళిత బహుజన పార్టీల మనుగడలను ప్రశ్నార్థకం చేసేందుకే మనవాద రాజకీయ పార్టీలు ఇటువంటి కుట్రలకు తెరతీస్తున్నాయని, అందుకే బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షురాలు కుమారి మాయావతి లోక్, జనశక్తి పార్టీ అధినేత కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేత కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అత్వాలే ఆజాద్, సమాజ్ పార్టీ అధినేత పార్లమెంటు సభ్యులు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్‌లు సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో రివిజన్ పిటిషన్లు దాఖలు చేస్తున్న విధానాన్ని ఎస్సీ,ఎస్టీ వర్గాల్లోని అన్ని కులాలు గ్రహించాలన్నారు. దుర్మార్గమైనటువంటి క్రిమిలేయర్ విధానంను అమలు చేస్తే ఒక ప్యూన్ ఉద్యోగి కుటుంబం శాశ్వతంగా రాజ్యాంగ ఫలాలకు దూరమవుతా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలోని వెనుకబడిన కులాల సాధికారత పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు చిత్తశుద్ధి ఉంటే లిక్కర్,మైనింగ్ వ్యాపారాలు, పెద్దపెద్ద కాంట్రాక్టులను వారికి అప్పజెప్పాలని,లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూమిని వారికి పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా ఎస్సీ,ఎస్టీ సమాజాన్ని చైతన్యం చేసి వర్గీకరణ వాదానికి వ్యతిరేకంగా ఈ రాష్ట్రంలో ప్రజా పోరాటాలు చేయడానికి మా వంతు పాత్రను పోషిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతార్లంక శివ వెంకటేశ్వరరావు,రేపల్లె మండల కన్వీనర్ కర్రా బాబురావు,నియోజకవర్గ కార్యదర్శి పంతగాని నాగేశ్వరరావు, తెనాలి లావణ్య, సుధీర్ పాల్గొన్నారు.

చీరాలలో అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల : నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు నిరంతరం పెరుగుతున్న అవసరాలకు అపోలో స్పెక్టర్ చీరాలలో ఉండటం ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ వచ్చినట్టేనని గైనకాలజిస్ట్ మాణిక్యమ్మ అన్నారు. పట్టణంలోని గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డులో అపోలో స్పెక్ట్రా నూతన హాస్పటల్ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య పాల్గొని మాట్లాడుతూ అదునాతన వైద్య పరికరాలతో అనుభవంతో కూడిన వైద్యులతో ప్రజలకు మెరుగైన వైద్యం అందజేస్తూ ప్రపంచ స్థాయిలో అపోలో హాస్పటల్ గ్రూప్స్ ప్రత్యేక స్థానం సొంతం చేసుకుందని,చెన్నై,హైదరాబాద్,ఇతర సుదూర ప్రాంతాలకు వైద్యం కోసం వెళ్లకుండా చీరాలలోనే ప్రజలకు అపోలో సేవలు అందుబాటులో ఉండడం హర్షణీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే,ఎంపీ కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ సేవ దృక్పథంతో ఆసుపత్రి ప్రారంభించి అత్యున్నత స్థాయికి హాస్పటల్‌ను తీసుకెళ్లడం మాణిక్యమ్మ పట్టుదలకు నిదర్శనమన్నారు.రోగుల సంరక్షణ కోసం 50 పడకల గదులు,13 ఐసియు పడకలు, ఎమర్జెన్సీ, సాధారణ గదులు కూడా ఉన్నాయని చీరాల పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. జనసేనా నాయకులు ఆమంచి శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో అత్యున్నత వైద్యం కోసం చెన్నై,హైద్రాబాద్ వెళ్ళే వాళ్ళని నేడు ఎటువంటి దూర ప్రాంతాలకు వెళ్ళే అవ కాశం లేకుండా చీరాలలోనే అత్యున్నత వైద్యం అందించడం మంచి పరిణామమన్నారు. హాస్పటల్ లోఅల్ట్రా మోడ్రన్ ఆపరేటింగ్ థియేటర్లు, డయాగ్నొస్టిక్ లాబ్,ఈసీజీ మిషన్,పెటల్ మానిటర్లు,గ్యాస్ట్రో స్కోపీ పరికరాలతో సరికొత్త వైద్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,డాక్టర్ రవికిరణ్,డాక్టర్ నిరూపమా,డాక్టర్ సమత,అపోలో గ్రూప్ సంస్థల ప్రతినిధులు,పలువురు వైద్యులు,తెలుగుదేశం జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు శిక్షణలో ఆధునిక పరిజ్ఞానం మేళవింపు

విశాలాంధ్ర - రేపల్లె : మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా వివిధ రకాల శిక్షణా కార్యక్రమాలలో ఆధునిక పరిజ్ఞానాన్ని, పద్ధతులను జోడించి శిక్షణను అందజేయాల్సి ఉంటుందని అప్పుడే శిక్షణ పొందుతున్న ట్రైనీలకు,నేర్చుకుంటున్న శిక్షణ ఎంతో ఉపకరిస్తుందని సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ కో-ఆర్డినేటర్ అడుసుమిల్లి ప్రభాకర్ రావు అన్నారు. గురువారం సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ నగరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రంలోని ట్రైనీలకు విజయవాడకు చెందిన ఉషా కేర్ కంపెనీ వారిచే జపనీస్ టెక్నాలజీతో రూపొందించిన ఉషా జానోమి,ఎంబ్రాయిడరింగ్ మిషన్ నిర్వహించుట యందు ఏర్పాటుచేసిన డెమో కార్యక్రమంను ప్రారంభిస్తూ సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ అడుసుమల్లి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ప్రత్యేకించి కుట్టు మిషన్‌లో శిక్షణ యువతులకు,వివాహిత స్త్రీలకు కుట్టు మిషన్ శిక్షణ ఎంతో ఉపకరిస్తుందని తద్వారా వారికి ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని,అటు కుటుంబములోను ఇటు సమాజంలోనూ వారికి ఎంతో విలువ పెరుగుతుందని అందుమూలకంగా తమ సిఫార్డు సంస్థ ద్వారా తీర ప్రాంతంలోని మహిళలకు ఇతర చేతివృత్తులను నేర్పించడంతో పాటుగా ఈ కుట్టు శిక్షణ కార్యక్రమాలను కూడా విస్తృతంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. 2012 నుండి ఇప్పటివరకు ఈ తీర ప్రాంతంలోని నిజాంపట్నం,నగరం,మండలాలకు సంబంధించి వివిధ గ్రామాలకు చెందిన దాదాపుగా నాలుగు వందలకు పైగా మహిళలకు తమ సంస్థ ద్వారా కుట్టు మిషన్ శిక్షణను అందచేయడం జరిగిందన్నారు. అయితే ఇప్పుడు అందులో ఆధునిక మెళుకువలను వారికి నేర్పించే ప్రయత్నంలో భాగంగానే ఈ ఎంబ్రాయిడరీ మిషన్ డెమో కార్యక్రమాన్ని విజయవాడ ఉషా కేర్ వారి సహకారంతో రేపల్లెకు చెందిన షేక్ నజీర్,జైహింద్ ఎంటర్ప్రైజెస్ రేపల్లె వారి తోడ్పాటుతో ఈరోజు ఏర్పాటు చేయటం జరిగిందని,దీనిని అందరూ ఉపయోగించుకుని తమ శిక్షణకు అదనపు విలువలను చేకూర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉషా కేర్ విజయవాడకు చెందిన టెక్నికల్ ట్రైనర్ గోపాల్,అసిస్టెంట్ ఫారూఖ్, జైహింద్ ఎంటర్ప్రైజెస్ రేపల్లెకు చెందిన షేక్ నజీర్,సిఫార్డు ప్రోగ్రాం ఆర్గనైజర్ జాలాది దేవదానం,కుట్టు శిక్షణ కేంద్రం మాస్టర్ ట్రైనర్ దేవ కరుణ, ఇన్చార్జి ట్రైనర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఛైర్మన్‌గా పందిటి మోహన్

విశాలాంధ్ర-కనిగిరి : మోడల్ స్కూల్‌లో జరిగిన ఎస్ఎంసి ఎన్నిక జరగగా ఛైర్మన్గా పందిటి మోహన్, వైస్ ఛైర్మన్గా భార్గవిలను ఎన్నుకున్నారు. కమిటీ మెంబర్లుగా తాతపూడి జాన్సన్, అంద్రా కుమారి, లక్ష్మీదేవి, జెర్మియా, లలిత, రాజేశ్వరి, వెంకటేశ్వరమ్మ, సంధ్య, శ్రీనివాసరావు, లియోనాగ్రేసి, స్వాతి, జనార్దన్ రెడ్డి, సామ్రాజ్యం వీరిని ఎన్నిక జరిపి ఎంపిక అధికారిగా ప్రధానోపాధ్యాయులు రమణయ్య వ్యవహరించారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఓటింగ్ లో పాల్గొని ఓట్లు వేయగా ఛైర్మన్గా పందిటి మోహన్, వైస్ ఛైర్మన్‌గా భార్గవ్ని ఎంపికైనట్లు రమణయ్య ప్రకటించారు. ఓటింగ్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థిని తల్లిదండ్రులకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

చందోలు జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్‌గా మహమ్మద్ సోహేల్

విశాలాంధ్ర - పిట్లలవానిపాలెం : మండలంలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. దీనిలో భాగంగా చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలో విద్యా కమిటీ చైర్మన్‌గా మహమ్మద్ సోహేల్,వైస్ చైర్మన్‌గా బెజ్జం ప్రమీలలను కమిటీ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ మెంబర్లు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని చేతులెత్తి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అలాగే పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ తెలియజేశారు.పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల హెచ్ఎంను కోరారు.నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ మెంబర్లకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అఫ్జల్,గ్రామ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్,పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాసిం, టీడీపీ సీనియర్ నాయకులు షేక్ సలీం,షేక్ అన్వర్,షేక్ సాదిక్,చాంద్ జాని,షేక్ బాజీ,షేక్ ఆలీ సాగర్,ఆదర్శ గ్రామ కమిటీ మస్తాన్ బేగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.బుల్లెమ్మ,ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పలువురు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

విద్యా కమిటీ అధ్యక్షుడిగా తలాడి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : గురువారం జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల తలాడి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జంపని కరుణ సభ్యులుగా కొఠారి శ్రీనివాసరావు (వాసు) ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మైనంపాడు ఎస్ఎంసీ చైర్మన్‌గా బ్రహ్మయ్య

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసీ)ఎన్నికలు గురువారం జరిగాయి. ముందుగా 15 మంది సభ్యుల్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ 15 మంది సభ్యులు కలిసి చైర్మన్‌గా ఆకుల బ్రహ్మయ్యను వైస్ చైర్మన్‌గా తన్నీరు అంజలిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

7 పాఠశాలల కమిటీలకు నిలిచిన ఎన్నికలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మొత్తం 78 పాఠశాలలు ఉండగా, గురువారం జరిగిన పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ల ఎన్నికలు 71 పాఠశాలలో ఏకగ్రీవంగా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిగె నరసింహారావు తెలిపారు కొన్ని అనివార్య కారణాలవల్ల వద్దిమడుగు, ప్రాథమిక ఉన్నత పాఠశాల, చింతకుంట్ల ఏపీ, హెచ్ డి పాఠశాలలు చేరెడ్డివారిపల్లి, పాఠశాల నాగంపల్లి ఏపీ పాఠశాలలకు ఎన్నికలు నిలిచినట్లు నరసింహారావు పేర్కొన్నారు.

ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలో గురువారం ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఎన్నికలు రాజకీయ ఎన్నికలవలె జరగటం విశేషం. కర్లపాలెం మండలంలోని ఎంవీ రాజు పాలెంలో జడ్పీ హైస్కూల్ చైర్మన్‌గా పులుగు రాంబాబు రెడ్డి (అగ్గి రాముడు) ఏకగ్రీవంగా ఎన్నికవగా వైస్ చైర్మన్‌గా షేక్ బాజీ ఎన్నికయ్యారు. గణపవరం జడ్పీ హైస్కూల్ స్కూల్లో పేరెంట్స్ కమిటీ చైర్మన్ నంబూరి నాగేంద్రమ్మ ఎన్నికవగా వైస్ చైర్మన్‌గా కనేటి వెంకట శివరావు ఎన్నికయ్యారు. పేరలి జడ్పీ హైస్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా దాసరి రత్నం రాజు, వైస్ చైర్మన్ గా పిట్టు అంజమ్మ ఎన్నికయ్యారు.కర్లపాలెం జడ్పీ హైస్కూల్ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా సయ్యద్ షబీనా ఎన్నికవగా వైస్ చైర్మన్‌గా పొన్నాల వెంకటనారాయణ ఎన్నికయ్యారు. పెదగొల్లపాలెం జడ్పీ హైస్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా కొందురి సుస్మిత ఎన్నికవగా వైస్ చైర్మన్‌గా కర్రి కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. చింతాయపాలెం జడ్పీ హైస్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా కాగిత సురేఖ ఎన్నికవగా వైస్ చైర్మన్ గా చీరాల నాగలక్ష్మి ఎన్నికయ్యారు. యాజలి జడ్పీ హైస్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా నర్రా వెంకటేశ్వర్లు ఎన్నికవగా వైస్ చైర్మన్‌గా గాలి సౌందర్య ఎన్నికయ్యారు. యేట్రావారిపాలెం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా ఓటకుండ కొండమ్మ ఎన్నికవగా, వైస్ చైర్మన్‌గా వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. నర్రావారిపాలెం పంచాయతీ మర్రికట్టవ ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా దోంతిన గోపీ ఎన్నికవగా, వైస్ చైర్మన్‌గా నర్రా వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. నర్రావారిపాలెం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా గున్నం ప్యార్లియ్య, ఎన్నికవగా వైస్ చైర్మన్‌గా నక్కల వెంకటసుబ్బమ్మ ఎన్నికయ్యారు. సమ్మెటవారిపాలెం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా పిట్టు జోత్స్న, వైస్ చైర్మన్‌గా పిట్టు అంకమ్మ ఎన్నికయ్యారు. పెదగొల్లపాలెం, రెడ్ క్రాస్ కాలనీ ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా పొన్నం పార్వతి ఎన్నికవగా వైస్ చైర్మన్‌గా కొనేటి నాగేంద్ర ఎన్నికయ్యారు. తుమ్మలపల్లి ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా నర్రా బ్రహ్మయ్య ఎన్నికవగా వైస్ చైర్మన్‌గా కొమట్ల వెంకటలలిత ఎన్నికయ్యారు. యాజలి ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా దామర్ల అనూషా ఎన్నికవగా కొట్లూరి రమేష్ బాబు ఎన్నికయ్యారు. నల్లమోతువారిపాలెం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా చలంచర్ల స్వాతి ఎన్నికవగా వైస్ చైర్మన్‌గా తలపల వెంకటేష్ ఎన్నికయ్యారు. చింతాయపాలెంఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా కాగిత శేఖర్ బాబు ఎన్నికవగా వైస్ చైర్మన్‌గా షేక్ నషీమా ఎన్నికయ్యారు.కర్లపాలెం లో బంగారు రెడ్డి పాలెం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ గా అట్ల విజయ్ కృష్ణ రెడ్డి ఎన్నికయ్యారు. బుద్దాం ఎంపీపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా నర్రా జ్యోతి ఎన్నికవగా వైస్ చైర్మన్‌గా తలపల శిరీష ఎన్నికయ్యారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర - చీరాల : చీరాల రూరల్ సెక్షన్‌లో విద్యుత్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేశారు.విద్యుత్ విజిలెన్స్ ఏపీఎస్పీడీసీఎల్ జి.యం.ఎం అల్వాన్స్,ఒంగోలు జిల్లా విజిలెన్స్ ఈఈ కె.వెంకటేశ్వర్లు, చీరాల ఈఈ జాన్ థామస్ అధ్వర్యంలో సిబ్బంది 37 బృందాలుగా విడిపోయి మొత్తం 2711 సర్వీసులను తనిఖీ చేశారు.లోడ్ అదనంగా వాడుచున్న 122 సర్వీసులకు రూ.3.41లక్షలు, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 15 సర్వీసెస్‌లకు 65 వేలు,అక్రమ కేటగిరిలో వాడుచున్న 12 సర్వీసెస్‌లకు 36 వేలు అపరాధ రుసుము విధించామని జాన్ థామస్ తెలియజేశారు.ఈ సందర్భంగా జాన్ థామస్ మాట్లాడుతూ విద్యుత్ ను మీటర్ ద్వారా మాత్రమే వాడాలని,అదనపు లోడ్ వాడుచున్నచో డబ్బులు చెల్లించి లోడ్ రెగ్యులర్ చేసుకోవాలని,విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని లేని యెడల చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.300 యూనిట్లలోపు విద్యుత్ వాడుచున్న వినియోగదారులు పీఎం సూర్య ఘర్ పథకం క్రింద ఇంటికి సోలార్ పలకలను అమర్చుకొ గలరని దానికి కేంద్ర ప్రభుత్వము నుండి 78 వేలు సబ్సిడీ వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ విజిలెన్స్ డిఈ వి.శ్రీనివాసరావు,చీరాల డిఈ టి.శ్రీనివాసరావు,వేటపాలెం డిఈ జే.శ్రీనివాసులు,పర్చూరు డిఈ రమేష్ 9 మండలాల ఏఈలు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు నిరసిస్తూ రిలే నిరాహారదీక్ష

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ బీఎస్పీ నాయకులు గుదే రాజారావు ,కాగిత కోటేశ్వరరావు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో గురువారం దీక్షలో కూర్చొన్నారు. ఈ దీక్షకు పలు దళిత సంఘాల నాయకులు వారికి మద్దతు తెలిపారు. అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపకులు డాక్టర్ చార్వాక పూల మాలలు వేసి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా చార్వాక మాట్లాడుతూ రిజర్వేషన్ల వర్గీకరణ వల్ల మిగతా ఎస్సీ కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరంగా సమన్యాయ పరచాలని పేర్కొన్నారు. మాల మాదిగల అన్నదమ్ములను విడదీయ వద్దని ఎస్సీ వర్గీకరణ వల్ల మాల జాతిలో ఉన్న విద్యార్థులకు, ఉన్నత చదువులకు వెళ్ళు వారికి,ఉద్యోగం ప్రయత్నాలలో ఉన్న నిరుద్యోగులకు, రిజర్వేషన్ల పరంగా తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. రాజ్యాంగపరంగా ఆమోదం తెలపాలే గాని వర్గీకరణలు చేసి మిగతా ఎస్సీ కులాలని తక్కువ చేయడం సమంజసం కాదన్నారు దీనివలన మిగతా ఎస్సీ కులాల లో ఉన్న వారు రానున్న రోజుల్లో చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజాన్ బాబు మాట్లాడుతూ గతంలో కూడా ఎస్సీ వర్గీకరణ చేసిన సమయంలో సుప్రీంకోర్టులో దాఖలు చేయగా దానిని నిలిపివేసిన సంగతిని గుర్తు చేశారు. కొంతమంది స్వార్థ నాయకుల రాజకీయ లబ్ధి కోసం మాల మాదిగల లో అన్నదమ్ములుగా ఉన్న మమ్ములను అందరిని విడదీసి వర్గీకరణ చేయడాని తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను అందరికీ సమన్యాయ పరచాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గణపవరం మాజీ సర్పంచ్ కత్తి దానియేలు, సమత సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దగ్గు మల్లి శ్రీకర్ బాబు,ఆర్య నవీన్, నలగల చంటిబాబు, జెట్టి జోసెఫ్,నలగల బెస్ట్ లేయులు, కోల శరత్, తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు

ఎస్ఎంసీ చైర్మన్‌గా హుసేన్‌బి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లా పరిషత్ విద్యాకమిటీ చైర్మన్‌గా షేక్ హుసేన్‌బిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో జరిగిన విద్యాకమిటీ ఎన్నికల సందర్భంగా హుసేన్‌బిని విద్యాకమిటీ చైర్మన్‌గా మరియు 24 మందితో సభ్యులను ఎన్నుకున్నారు. టీడీపీ బలపరిచిన అభ్యర్థి షేక్ హుసేన్‌బి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యాకమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, 24 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 రాజుల కొండారెడ్డి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంసీ ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా నిర్వహించారు. ఆయా పాఠశాలలను ఎంఈఓ(1) జే సుబ్బారావు. ఎంఈఓ(2) కే వెంకటేశ్వర్లు పాఠశాలను తిరిగి ఎన్నికల విధానాన్ని పర్యవేక్షించారు. మండలంలో మొత్తం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలతో కలిపి 68 ఉండగా అందులో 62 పాఠశాలలు ఏకగ్రీవం కాగా, 5పాఠశాలలు వివిధ కారణాలతో కోరం లేక ఆగిపోయాయి. పులిపాడు లో మాత్రం ఎస్ఎంసి ఎన్నిక నిర్వహించారు. ముండ్లమూరులోని కస్తూబా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ఎంసి చైర్మన్‌గా ఎన్ నాగలక్ష్మి, వైస్ చైర్మన్‌గా డి సునీతను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏ సునీత ఉపాధ్యాయులు నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ లను, కమిటీ సభ్యులను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఎల్ఐసి క్లబ్ మెంబర్ కంకణాల చలపతిరావు, చిమ్మిలి ప్రసాద్, పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాల చైర్మన్‌గా కొండయ్య

విశాలాంధ్ర-పామూరు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు గురువారం జరిగాయి. గుత్తి కొండలరావు చైర్మన్‌గా, లక్ష్మి వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి.బోగేశ్వరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికైన విద్యా కమిటీని ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అమలు జరుగుతున్న పథకాలను విద్యార్థులకు సక్రమంగా అందే విధంగా విద్యా కమిటీ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కొడిశెట్టి వెంకటరమణయ్య, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, షేక్ కాజా రహమతుల్లా, ఇరి కోటిరెడ్డి, నరసింగ్ సాంబయ్య, దేవరపు మాల్యాద్రి, మేంటా నరసింహారావు, గుత్తి మహేష్ ,మాండ్ల మల్లికార్జున రావు, హజరత్ నోసం నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

రేపటి సమావేశానికి హాజరుకావాలి: సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు సీపీఐ బాపట్ల జిల్లా కౌన్సిల్ సమావేశం మధ్యాహ్నం జిల్లా విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశం బాపట్ల పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కారదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, జంగాల అజయ్ కుమార్ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశాలకు ప్రజాసంఘాల నాయకులు హాజరుకావాలని చెప్పారు. జిల్లా కౌన్సిల్ సమావేశానికి సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాలని సింగరకొండ కోరారు.

హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్‌గా శ్రీలక్ష్మి

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు గురువారం నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలలో రేపల్లె పట్టణంలోని మూడవ వార్డులో గల మున్సిపల్ ఉన్నత పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షురాలుగా జి.శ్రీలక్ష్మి,వైస్ చైర్మన్‌గా ఏ.దుర్గాప్రసాద్, సభ్యులుగా 13 మందిని ఎన్నుకున్నారని మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి తెలిపారు. ప్రశాంతంగా మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు జరగడానికి సహకరించిన కమిటీ సభ్యులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు హెచ్ఎం ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు హైస్కూల్లో సమావేశమై మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం, తదితర అంశాలపై సమావేశంలో చర్చించినట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి తెలిపారు.

హెల్మెట్‌పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - బాపట్ల : ఉరుకుల పరుగుల జీవితాలలో ప్రతి మనిషి రోడ్డెక్కితేగాని కుదరని పరిస్థితులు నెలకొన్నాయని బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సేఫ్టీపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాపట్ల రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉదయం ఇంటి నుంచి వెళ్లిన మనిషి తిరిగి వచ్చేవరకు నమ్మకం లేకుండా పోయిందన్నారు. ప్రతి మనిషికి వాహనాలతో అభినవభావ సంబంధం ఏర్పడిందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాస రావు, వైస్ ప్రిన్సిపల్ ఐ. హరిత, విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ అయిన కే.కృష్ణకుమారి, జి.కళ్యాణి సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

హామీలు నెరవేరుస్తాం..

- ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- ప్రతీ ఎకరాకు సాగునీరు, ప్రతీ ఇంటికి తాగునీరు
- అన్నదాతలకు అండగా ఉంటాం
- ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : ప్రజల ఆకాంక్షలు కనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. అనంతరం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసి తీరుతామన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని అయినా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామన్నారు. రాష్ట్రంలో వ్యవస్థల గాడిలో పెట్టి పారదర్శక పాలన అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాల్లో సుపరిపాలన అందించేందుకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. అభివృద్ధి సంక్షేమాన్ని పున ప్రారంభిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తీసుకుంటానన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. రైతాంగానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సాగర్ కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం అప్పుల కుప్పగా మిగిల్చిందన్నారు. వ్యవస్థలని ధ్వంసం అయ్యాయన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కోలుకోలేని స్థితిలో నిలవడానికి వైసిపినే ప్రధాన కారణం అని ఆరోపించారు. ప్రణాళిక బద్ధంగా ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. అన్ని శాఖలను సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే తన కర్తవ్యం అన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య అన్నారు. మండలంలోని ఈపురుపాలెం గ్రామ పంచాయితీలోని సీతారామపేటలో కీర్తి ఫౌండేషన్ వారి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు గుద్దంటి చంద్రమౌళి, గుర్రం వెంకటేశ్వర్లు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో కిమ్స్ ఆసుపత్రి వైద్యులు గుండె, కన్ను, బ్లడ్ ప్రెషర్, షుగర్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన వారిని ఎమ్మెల్యే పరామర్శించారు. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వైద్య సలహాలు పాటించాలని కోరారు. ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గంజి పురుషోత్తం, సుజాత,లలిత,లావణ్య ప్రభ, తిరుమలేశ్వరరావు, ఉమామహేశ్వర రావు, రంగారావు, జగదీష్, వెంకట్రావు, లక్ష్మయ్య, ప్రసాద్, శ్రీను, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి: తహశీల్దార్

విశాలాంధ్ర - రేపల్లె : కృష్ణా నది పరివాహక ప్రాంత లోతట్టు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని రేపల్లె మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు వరద సమీక్ష సమావేశంలో అధికారులను అప్రమత్తం చేశారు. గురువారం రేపల్లె రూరల్ మండలం పెనుమూడి ఎంపీపీ పాఠశాలలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో వరద ప్రభావంపై తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఇప్పటికే కృష్ణ నదికి ఐదు లక్షలకుపైగా క్యూసెక్కుల వరద నీరు విడుదలై పెనుమూడి కృష్ణానదికి దిగువనున్న లంకెవాని దిబ్బ, గ్రామం వరకు వరద నీరు కృష్ణమ్మ పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహిస్తోందన్నారు. పెనుమూడి పుష్కర ఘాట్ మెట్లు వరకు వరద నీరు చేరి ఉన్నందున సమీపంలోని పల్లెపాలెం చుట్టుపక్కల కృష్ణా నదికి పరివాహ ప్రాంతానికి దగ్గరగా ఉన్న లోతట్టు ప్రజలు అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలలోను, దగ్గర్లో ఉన్న పాఠశాలలో ఏర్పాటు చేయడం, ఈ విషయాన్ని లోతట్టు ప్రాంత గ్రామాల ప్రజలకు అధికారులు వెళ్లి తెలియజేసి పునరావాస కేంద్రంలో తల దాచుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రేపల్లె మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అప్రమత్తంగా ఉండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేసే విధంగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.శ్రీనివాసులు రెడ్డి,మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ వైద్యులు రేపల్లె సిడిపిఓ మాణిక్యం,అన్ని శాఖల అధికారులు,వీఆర్వో సర్దార్,గ్రామ కార్యదర్శి విజయవర్ధని,పంచాయతీ సిబ్బంది,కృష్ణా నది పరివాహక ప్రాంత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డీజీపీని కలిసిన ఎమ్మెల్యే వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర డీజీపీ ద్వారకాతిరుమల రావును గురువారం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బాపట్ల నియోజకవర్గంలో శాంతిభద్రతల విషయంపై డీజీపీతో ఎమ్మెల్యే వేగేశన పలు విషయాలు చర్చించారు.

సీఐ మల్లికార్జునరావు బాధ్యతలు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఏ.మల్లికార్జునరావు గురువారం రేపల్లె పట్టణంలోని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చాంబర్లో పదవి బాధ్యత చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ నజీర్ బేగ్ గుంటూరు వీఆర్‌కి వెళ్లారు. ఇప్పటివరకు రేపల్లె రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఇక్కడే పనిచేస్తున్న మల్లికార్జునరావు సాధారణ బదిలీలో భాగంగా పట్టణ పోలీస్ స్టేషన్ సిఐగా నియమితులై గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు చేపడతామన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హత్యలు, దొంగతనాలు, గంజాయి, కోడి పందాలు, కాటరాయుళ్ల ఆగడాలు ఇక సాగవన్నారు. అలాగే పట్టణంలో త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనాలు నడిపిన, ర్యాగింగ్‌లకు పాల్పడిన, ట్రాఫిక్కులకు అంతరాయం కలిగించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నేతలు, జర్నలిస్టు సోదరులు పోలీసు సిబ్బందికి,పోలీస్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీసులు, సీఐను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆయుర్వేద వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఆయుర్వేద వైద్య సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కూచినపూడి ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ డి.ప్రమీల సూచించారు.గురువారం మండలంలోని ప్రజ్ఞం పంచాయతీ ప్రగతినగర్ (అప్పాపురం) గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ డి.ప్రమీల మాట్లాడుతూ ఇంగ్లీష్ మందుల కంటే ఆయుర్వేదం మందులు చాలా మంచివని,వీటిని వాడటం వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవన్నారు. ఈ శిబిరంలో కాళ్ల నొప్పులు, నీరసం, రక్తహీనత మొదలైన వాటికి వైద్యాధికారి డాక్టర్ డి.ప్రమీల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ కె.ప్రేమ్ చరణ్,ఏఎన్ఎం షేక్ ఫిరోజ,ఆశా వర్కర్ కె.మహిమ కుమారి పాల్గొన్నారు.